క్లుప్తంగా

టీయూసీఐలో ఇఫ్టూ విలీనం

సింగరేణి(కొత్తగూడెం): ఈనెల 20వ తేదీన సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరగనున్న విలీన సభను జయప్రదం చేయాలని ఇఫ్టూ కోశాధికారి పెద్దబోయిన సతీష్ పిలుపునిచ్చారు. బుధవారం ఇఫ్టూ జిల్లా కార్యాలయంలో టీయూసీఐలో ఇఫ్టూ విలీన సభ వాల్‌పోస్టర్లను ఆయన ఆవిష్కరించారు. మాట్లాడుతూ.. మోదీ ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను రద్దు చేసి, నాలుగు లేబర్ కోడ్‌లను తెచ్చి కార్మికులను బానిసలు చేసే ఈ కోడ్‌ను అడ్డుకునేందుకు దేశవ్యాప్తంగా బలమైన ఉద్యమాలు చేసి కార్మిక హక్కులను కాపాడుకునేందుకే ఈ విలీనమన్నారు. ఎం.చంద్రశేఖర్, నాగలక్ష్మి, బాలపద్మ, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

ఇల్లెందు: 20న హైదరాబాద్‌లో టీయూసీఐలో ఇఫ్టూ విలీనం సందర్భంగా నిర్వహించనున్న సభను విజయవంతం చేయాలని ఇఫ్టూ నాయకులు కోరారు. బుధవారం వాల్ పోస్టర్లు ఆవిష్కరించారు. శేషయ్య, మల్లేష్, నందు, బాలయ్య, సంపత్, రాజు పాల్గొన్నారు.

సింగరేణిలో స్పెషల్ క్యాంపెయిన్

సింగరేణి(కొత్తగూడెం): గాంధీ జయంతి సందర్భంగా బుధవారం సింగరేణి ప్రధానాస్పత్రిలో స్పెషల్ క్యాంపెయిన్ 4.0 కార్యక్రమం నిర్వహించారు. చీఫ్ మెడికల్ ఆఫీసర్ సుజాత మాట్లాడుతూ... మినిస్ట్రీ ఆఫ్ కోల్ ఆదేశాల మేరకు, మహాత్మాగాంధీ జయంతి అక్టోబర్ 2 నుంచి 31వ తేదీ వరకు సింగరేణి వ్యాప్తంగా నిర్వహించబోయే స్పెషల్ క్యాంపెయిన్ 4.0 కార్యక్రమంలో భాగంగా ఈరోజు ఆస్పత్రి ఆవరణాన్ని శుభ్రం చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డీవైసీఎంఓ కే.నాగరాజు, డాక్టర్లు వి.శ్రీనివాస్‌రావు, వి.చైతన్యకృష్ణ, కే.జగదీష్ కుమార్, ఎస్.ఇందిరా కల్యాణి, కృష్ణవేణి, ప్రభాకర్, సీనియర్ పీఓలు పాల్గొన్నారు.

రేపు విద్యుత్ వినియోగదారుల సదస్సు

ఇల్లెందురూరల్: సుభాష్‌నగర్ విద్యుత్ సబ్‌స్టేషన్‌లో శుక్రవారం విద్యుత్ వినియోగదారుల సదస్సు నిర్వహిస్తున్నట్లు ట్రాన్స్‌కో ఏడీఈ కోటేశ్వరరావు, ఏఈ రాము బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు విద్యుత్ సమస్యలపై ఫిర్యాదు చేయవచ్చని పేర్కొన్నారు.

సాగు భూములకు పట్టాలివ్వండి..

టేకులపల్లి: బేతంపూడి రెవెన్యూలో సాగు భూములకు పట్టాలివ్వాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు రేపాకుల శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం కుంటల్ల గ్రామంలో జరిగిన శాఖ మహాసభలో మాట్లాడారు. అనేక మంది దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం వల్ల వాస్తవంగా భూము లున్న రైతులకు పట్టాలు అందలేదని విమర్శించారు. కుంటల్ల గ్రామశాఖ కార్యదర్శిగా బుగ్గ రామ్మూర్తి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలిపారు.

మొక్కల రాజశేఖర్ దంపతులకు సన్మానం

కొత్తగూడెంఅర్బన్: కొత్తగూడెంలో వివిధ ప్రాంతాలలో 1,552 మొక్కలను నాటిన సింగరేణి కార్మికుడిని మన్‌కీ బాత్‌లో ప్రధానమంత్రి నరేంద్రమోదీ అభినందించారు. ఈ క్రమంలో రైటర్‌బస్తీలోని ప్రకృతి ఆశ్రమంలో బుధవారం మొక్కల రాజశేఖర్ దంపతులను ఆశ్రమం నిర్వాహకులు సన్మానించారు. కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ డాక్టర్ బత్తుల కృష్ణయ్య, పిల్లలమర్రి వరప్రసాద్ (పిచ్చయ్య), గొర్రె మల్లయ్య, జె.బాలశౌరి, నాగ సీతారాములు, కలవాల చంద్రశేఖర్ పాల్గొన్నారు.

మానవసేవే మాధవసేవ..

కొత్తగూడెంటౌన్: మానవసేవే మాధవసేవ అని జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ అన్నారు. కొత్తగూడెం చమన్‌బస్తీలోని ముత్తబాయి మెమోరియల్ జ్యోతి అనాథ, వృద్ధుల, వికలాంగుల ఆశ్రమాన్ని బుధవారం ఆయన సందర్శించారు. వారికి పాలు, పండ్లు, స్వీట్లు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి బత్తుల రామారావు, డిప్యూటీ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ పట్టుపల్లి నిరంజన్‌రావు, మెండు రాజమల్లు పాల్గొన్నారు.

ప్రతిపక్షంపై దాడులే ప్రజాపాలనా..?

ఇల్లెందు: హైడ్రా బాధితులకు అండగా నిలబడిన ప్రతిపక్షం మీద దాడులు చేయటమే కాంగ్రెస్ ప్రజాపాలనా అంటూ బీఆర్ఎస్ వ్యవస్థాపక సభ్యుడు దిండిగల రాజేందర్ ప్రశ్నించారు. బుధవారం ఇల్లెందులో విలేకరులతో మాట్లాడుతూ... కాంగ్రెస్ మూసీ నది ప్రక్షాళన పేరుతో పేదల ఇల్లు కూల్చుతుంటే వారికి అండగా బీఆర్ఎస్ నిలబడిందన్నారు. ప్రజల నుంచి ఆదరణ పెరుగుతుండటంతో గుండాలతో దాడులు చేయించేందుకు కుట్రలు చేయటం దుర్మార్గం అన్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కాన్వాయ్ మీద గుండాలు దాడికి పాల్పడటం సహించరానిదన్నారు. దేవీలాల్ నాయక్, సిలివేరు సత్యనారాయణ, భావ్‌సింగ్ నాయక్ పాల్గొన్నారు.

ఘనంగా బతుకమ్మ వేడుకలు


టేకులపల్లి రామాలయం వద్ద పూజలు చేస్తున్న ఎమ్మెల్యే కోరం కనకయ్య

బతుకమ్మ సంబరాలు బుధవారం ప్రారంభమయ్యాయి. మొదటిరోజు ఎంగిలిపూల బతుకమ్మ వేడుక ఘనంగా నిర్వహించారు. మహిళలు పెద్ద ఎత్తున ఇళ్లల్లో రంగురంగుల పూలతో బతుకమ్మలను తయారు చేసి కూడళ్లకు తెచ్చి, గౌరమ్మను పూజించారు. బతుకమ్మల చుట్టూ తిరుగుతూ బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో.. బంగారు బతుకమ్మ ఉయ్యాలో.. అంటూ ఆడిపాడారు. అనంతరం చెరువుల్లో నిమజ్జనం చేశారు. ఇదిలా ఉందగా పలు గ్రామాలలో బతుకమ్మ వేడుకలకు వీధి లైట్లు లేక మహిళలు ఇబ్బంది పడ్డారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి లైటింగ్ ఏర్పాటు చేయాలని మహిళలు కోరుతున్నారు. – సాక్షి నెట్‌వర్క్


టేకులపల్లి: రామాలయం వద్ద బతుకమ్మ ఆడుతున్న దృశ్యం


కొత్తగూడెంఅర్బన్: శ్రీనగర్‌కాలనీలో...


జూలూరుపాడు: వెంగన్నపాలెం టీచర్స్ కాలనీలో...


పడమటనర్సాపురంలో..


పాల్వంచ: కొమ్ముగూడెంలో...


ఇల్లెందురూరల్: తిలక్‌నగర్ గ్రామపంచాయతీలో ఆటోలైటింగ్‌లో బతుకమ్మ ఆడుతున్న మహిళలు


ఇల్లెందురూరల్: సుభాష్‌నగర్‌లో...


సంజయ్‌నగర్‌లో బతుకమ్మలతో చిన్నారులు


ఇల్లెందురూరల్: కొమ్ముగూడెంలో..


కొత్తగూడెంటౌన్: పాత కొత్తగూడెంలో


పాల్వంచ: కేటీపీఎస్ రాధాకృష్ణ ఆలయం వద్ద...


కొత్తగూడెంఅర్బన్: కూలీలైన్ ఏరియాలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు


పాల్వంచరూరల్: నాగారంలో..


కిన్నెరసానిలో ....


కొత్తగూడెంలో...


పాల్వంచ: వెంకటేశ్వర హిల్స్ కాలనీలో..



ఇల్లెందు: రామాలయంలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు, 15 నంబర్ బస్తీలో


ఇల్లెందులపాడులో..


పటేల్‌చౌక్‌లో బతుకమ్మ ఆడుతున్న మహిళలు


సుజాతనగర్‌లో బతుకమ్మ ఆడుతున్న మహిళలు


సింగరేణి(కొత్తగూడెం): బతుకమ్మలతో మహిళలు


ఇల్లెందురూరల్: సుదిమళ్లలో..


కొత్తగూడెంటౌన్: శేషగిరినగర్‌కాలనీలో బతుకమ్మ వేడుకలో ఆడపడుచులు

పంచాయతీల్లో ప్రత్యేక గ్రామసభలు

సుజాతనగర్: మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా మండలంలోని 20 గ్రామ పంచాయతీల్లో మంగళవారం అధికారులు ప్రత్యేక గ్రామసభలను నిర్వహించారు. ఉపాధి హామీ పథకం, కూలీలకు ఉపాధి కల్పించే విధానం, ప్రయోజనాల గురించి వివరించారు. ఈ ఏడాది ఏయే పనులకు అవకాశం ఉందో తెలియజేశారు. కొన్నిచోట్ల వార్డుల వారీగా ప్రజలు, వార్డు సభ్యుల సూచన మేరకు పనులను ఎంపిక చేసి నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ భారతి మాట్లాడుతూ... ఉపాధి హామీ పథకం ద్వారా మంజూరయ్యే నిధులను ఖర్చు చేసుకునేందుకు అవసరమైన పనులను గుర్తిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఏపీఓ చందర్, ఈసీ హరినాథ్, టీఏలు అలీ, సురేష్, జ్యోతి, శాంతిప్రియ, వినోద్, ఎఫ్ఏలు పాల్గొన్నారు.

‘ఉపాధి’ని సద్వినియోగం చేసుకోవాలి

టేకులపల్లి: ఉపాధి హామీ పనులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. ఈ మేరకు బుధవారం టేకులపల్లి మండలంలోని 36 గ్రామ పంచాయతీల్లో ఉపాధి హామీ పథకం పనుల గుర్తింపుపై జీపీ కార్యాలయాల్లో ప్రత్యేక అధికారులు, కార్యదర్శుల ఆధ్వర్యంలో గ్రామసభలు నిర్వహించారు. ఈ గ్రామసభల్లో 2025–26 ఆర్థిక సంవత్సరానికి నూతన పనులను గుర్తించారు. టేకులపల్లి పంచాయతీ కార్యాలయంలో జరిగిన గ్రామసభలో ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. తహసిల్దార్ కె.నాగభవానీ, ఎంపీడీఓ జి.రవీంద్రరావు, ఎంపీఓ జేఎల్ గాంధీ, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

మత్తు పదార్థాలు విక్రయిస్తే కఠిన చర్యలు

సుజాతనగర్: నిషేధిత మత్తు పదార్థాలు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై జుబేదా బేగం హెచ్చరించారు. ఎస్పీ రోహిత్‌రాజ్ ఆదేశాలతో మండల కేంద్రంలోని పాన్, కిరాణాషాపుల్లో నార్కోటిక్ జాగిలం (షేర్)తో బుధవారం తనిఖీలు నిర్వహించారు. మాట్లాడుతూ.. అనుమానం రాకుండా ఉండేందుకు చాక్లెట్, బిస్కెట్ల ప్యాకెట్ల రూపంలో గంజాయి, గుట్కా తదితర మత్తు పదార్థాలను రవాణా చేస్తున్నారని, దీంతో నార్కోటిక్ టిక్ విభాగంలో ప్రత్యేక శిక్షణ పొందిన జాగిలంతో తనిఖీలు చేపడుతున్నట్లు చెప్పారు. గంజాయి, ఇతర మత్తు పదార్థాలు ఉన్నా లేక విక్రయిస్తున్నట్లు సమాచారం ఉంటే ప్రజలు బాధ్యతగా పోలీసులకు తెలియజేయాలని చెప్పారు.

ఎర్రజెండా పేదలకు అండగా ఉంటుంది..



మాట్లాడుతున్న కనకయ్య

సుజాతనగర్: పేదలకు ఎర్రజెండా అండగా ఉంటుందని సీపీఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య అన్నారు. ఆ పార్టీ ఆధ్వర్యంలో వేపలగడ్డ గ్రామంలో బుధవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని పట్టించుకోవడం లేదని ఆరోపించారు. సెంటిమెంటు పేరుతో బీజేపీ ప్రభుత్వం మూడోసారి చాలా తక్కువ సీట్లతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిందని, దేశప్రజలు మోదీ ప్రభుత్వాన్ని వ్యతిరేకిస్తున్నారని తెలిపారు. హైడ్రా పేరుతో పేదల ఇళ్లు కూలిస్తే సహించబోమని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రజా పోరాటాలకు సిద్ధం కావాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కున్సోత్ ధర్మా, వీర్ల రమేష్, కొంపెల్లి ఐలయ్య, బచ్చలకూర శ్రీనివాసరావు, కాట్రాల తిరుపతిరావు, గండమాల భాస్కర్, ఉడుగుల శ్రీకాంత్, జగన్, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

జూలూరుపాడు: ప్రజా సమస్యల పరిష్కారానికి సీపీఎం కృషి చేస్తోందని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య అన్నారు. బుధవారం కాకర్లలో జరిగిన ఆ పార్టీ గ్రామ మహాసభలో ఆయన మాట్లాడారు. భూక్యా వీరభద్రం, యాసా నరేష్, జల్లిక రాధాకృష్ణ, రాచబంటి కోటేశ్వరరావు, యాలాద్రి, వేముల సుబ్బయ్య, రాజు, మిర్యాల ముత్యం, తదితరులు పాల్గొన్నారు.

గాంధీ సిద్ధాంతాలు ఆదర్శనీయం..

జాతిపిత మహాత్మాగాంధీ, లాల్‌బహదూర్ శాస్త్రీల జయంతిని బుధవారం ఘనంగా జరుపుకున్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో వారి విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వక్తలు మాట్లాడుతూ.. హక్కుల సాధనకై శాంతియుత పోరాట మార్గాన్ని ఆచరణలో చూపించి ప్రపంచానికి అహింస, సత్యాగ్రహ సిద్ధాంతాలను అందించిన గాంధీ మార్గం ఎప్పటికీ ఆదర్శప్రాయం అని పేర్కొన్నారు. జైకిసాన్ నినాదంతో దేశాన్ని సైనిక, వ్యవసాయపరంగా పటిష్టపరిచిన మహనీయుడు లాల్ బహదూర్‌శాస్త్రి ఆదర్శనీయులన్నారు. ఆయా కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు. – సాక్షి నెట్‌వర్క్


ఇల్లెందు: నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కనకయ్య, మున్సిపల్ చైర్మన్ డీవీ, నాయకులు


కొత్తగూడెంఅర్బన్: సింగరేణి పాఠశాలలో..


ఇల్లెందు: లాల్‌బహుదూర్ శాస్త్రి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నేతలు


కొత్తగూడెంరూరల్: డీసీసీ కార్యాలయంలో..


టేకులపల్లి ఎంపీడీఓ కార్యాలయంలో..


పాల్వంచ: నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు


సూపర్‌బజార్(కొత్తగూడెం): గాంధీ చిత్రపటానికి పూలమాల వేస్తున్న సాబీర్‌పాషా


సింగరేణి(కొత్తగూడెం): గాంధీ విగ్రహానికి పూలమాల వేస్తున్న జీఎం సుధాకర్


చుంచుపల్లి: అమ్మ అనాథ శరణాలయంలో పండ్లు పంపిణీ చేస్తున్న చిన్నారులు


పాల్వంచరూరల్: సీతారామ ప్రాజెక్టు (భూసేకరణ) కార్యాలయంలో...


కొత్తగూడెంటౌన్: టూటౌన్ పోలీసు స్టేషన్‌లో..


జూలూరుపాడు హైస్కూల్‌లో నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు


సుజాతనగర్: మండల పరిషత్ కార్యాలయంలో నివాళులర్పిస్తున్న ఉద్యోగులు